PRGI Reg No. TGTEL/25/A0555
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు


నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

తెలంగాణ | సంపుటి : 01 | సంచిక :133 | పేజీలు : 8 | వెల రూ.5 | మంగళవారం. 26.05.2026
ఎడిటర్ : చెరుకు ఉపేందర్
Published From Rangareddy
Circulated by All Districts of Telangana and Andhra Pradesh

WANTED
ప్రభాత సూర్యుడు
www.prabhathasuryudu.com
రిపోర్టర్స్ కావలెను
తెలుగు పత్రికారంగ చరిత్రలో ఒక కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టి సమకాలీన అంశాలను సంక్షిప్తంగా అందిస్తూ... ప్రజాధరణ పొందుతున్న ప్రభాత సూర్యుడు జాతీయ దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా ఇన్‌ఛార్జీలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
కనీస విద్యార్హత, సమకాలీన సమస్యలపై అవగాహన.. తెలుగు భాషపై ప్రావీణ్యం కలిగిన అభ్యర్థులు సంప్రదించగలరు. అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
prabhathasuryudueditor@gmail.com
https://youtube.com/@PrabhathaSuryuduNews
70326 93467
WANTED REPORTERS

## కేంద్రం సహకరించకున్నా ధాన్యం కొనుగోలు చేస్తున్నాం: సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్,ప్రభాత సూర్యుడు



కేంద్రప్రభుత్వం సహకరించకపోయినా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ ఏడాది మొక్కజొన్న దిగుబడి బాగా వచ్చిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు నేతృత్వంలో సీపీఐ బృందం సోమవారం సచివాలయంలో సమావేశం అయ్యారు. సీఎంని కలిసిన వారిలో సీపీఐ ఎమ్మెల్సీ సత్యం, పశ్య పద్మ , ఈ.నరసింహ, చాడ వెంకట్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే భాగం హేమంతరావు, శంకర్, బాల నరసింహ, వీఎస్ బోసు, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి ఉన్నారు. కార్మికులకు కనీస వేతనాల పెంపుపై ముఖ్యమంత్రికి సీపీఐ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై సీఎంతో సీపీఐ నేతలు చర్చించారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులతో సీఎం మాట్లాడారు. కేంద్రప్రభుత్వం మొక్కజొన్న కొనుగోళ్లు చేయడం లేదని తెలిపారు. తమ ప్రభుత్వానికి నష్టం వచ్చినా మొక్కజొన్న కొనుగోలు చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

## నగరంలో పుట్టగొడుగుల్లా రిహాబ్ సెంటర్లు..!




అనుమతులు లేకుండానే ఇన్‌పేషెంట్ సేవలు..?
వైద్య నిపుణులు లేకుండానే చికిత్సల పేరుతో లక్షల వసూళ్లు..!
జిల్లా వైద్య అధికారుల పర్యవేక్షణ ఎక్కడ..?
రిహాబ్ మాఫియాపై చర్యలు ఎప్పుడు..?

(మిగతా 2లో..)

## బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ప్రతిఇంటికి తాగునీరు అందిస్తాం: కేటీఆర్

హైదరాబాద్, ప్రభాత సూర్యుడు :కూకట్‌పల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ జనరల్ బాడీ మీటింగ్ నిర్వ హించారు. ఈ సమావేశంలో పార్టీ కార్యకర్తల కు స్పెషల్ ఇంటెన్సీవ్ రివ్యూపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రత్యేక ప్రజెంటేషన్ ఇచ్చారు. సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే హైదరాబాద్ సిటీలో 24 గంటల తాగునీటిని సరఫరా చేస్తామని అన్నారు. 24 గంటల కరెంట్ ఇచ్చిన తీరుగానే ప్రతి ఇంటికి మంచి నీరు అందిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణకు 24 గంటల కరెంట్ ఇచ్చింది కేసీఆరే అని.. హైదరాబాద్‌లో 24 గంటల తాగునీరు ఇచ్చేది కూడా కేసీఆరే అని వెల్లడించారు. కాంగ్రెస్ పరిపాలన గురించి అవగాహన ఉంది కాబట్టే నగర ప్రజలు ఒక్క సీటు కూడా ఇవ్వలేదని మాజీ మంత్రి అన్నారు. కేసీఆర్ కట్టిన ఫ్లై ఓవర్లు, ఆసుపత్రులు, భవనాలను ఓపెన్ చేస్తూ తామే చేశామని అబద్ధాలు చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. గతంలో కేవలం అభివృద్ధిపైన మాత్రమే దృష్టి సారించామని.. ఈసారి అధికారంలోకి వచ్చాక పార్టీకి అండగా ఉన్న కార్యకర్త, నాయకుడికి తగిన అవకాశం, గౌరవం కల్పిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్, బీజేపీ నమోదు చేసిన దొంగ ఓట్లు, డూప్లికేట్ ఓట్ల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఏ ఒక్కరి ఓటు కోల్పోకుండా బీఆర్ఎస్ శ్రేణులు పనిచేయాలని నేతలకు కేటీఆర్ దిశానిర్దేశం చేశారు.



# మరణ మృదంగం

## వడగాల్పులకు పిట్టల్లా రాలుతున్న జనం





### భానుడి తాపానికి ప్రజలు విలవిల
### మూడు రోజుల్లో 146 మంది దుర్మరణం
### తెలంగాణలో 46 డిగ్రీలు దాటేస్తున్న ఉష్ణోగ్రతలు

అత్యధిక ఉష్ణోగ్రతలకు తోడు వడగాలులతో జనాలు పిట్టల్లా రాలిపోతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వేర్వేరు ప్రాంతాల్లో గత 24 గంటలలో వడదెబ్బతో 71 మంది మృతి చెందారు. ఒక్క ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే 36 మంది ఉన్నారు. ఈ మూడు రోజుల్లో వడగాల్పులకు మరణించిన వారి సంఖ్య 146కి చేరింది. ఇది ఇలా ఉంటే మహబూబాబాద్ జిల్లా పాతపోచారంలో లింగాల రాజయ్య(75), బడితండాలో అజ్మీరా లచ్యా (80), నెల్లికుదురులో వీరగాని వీరమ్మ (84), కొత్త రామయ్య (86), తొర్రూరులో పైండ్ల నర్సయ్య(45), అమ్మాపురంలో అత్తిలి రాము(60), నాంచారిమడూరులో సోమ నారాయణ (65), గూడూరులో పాపని ఎల్లమ్మ (68) వడదెబ్బతో మృతి చెందారు. ములుగు జిల్లా రామన్నగూడెంలో దొడ్డ వెంకటయ్య(85), కన్నెపల్లిలో పాయం సుశీంద్ర (65), జనగామ నాగిరెడ్డిపల్లిలో తేలు మల్లమ్మ (70), జఫర్‌గఢ్‌లో తాటికాయల బాబు (49), రంగరాయగూడెంలో తల్లీ కూతుళ్లు మంద చంద్రమ్మ(80), కవిత (35), జయశంకర్ భూపాలపల్లి జిల్లా గుంటూరుపల్లిలో ఎర్రబోయిన జయలక్ష్మి (65), వరంగల్ కరీమాబాద్‌లో బేతి అశోక్ (55), కరీమాబాద్‌లో మైదం శ్రీను (55), వెంకటాపురంలో గోర్కటి లింగమ్మ (70), గొర్రెకుంటలో గడ్డం పద్మ (55), వర్ధన్నపేటలో చందు ఐలయ్య (88), ఇల్లందలో వనం వజ్రమ్మ (70), రొడ్డ సుశీల (65) వడదెబ్బతో మృతిచెందారు. హనుమకొండ జిల్లా గాంధీనగర్‌లో తూముల రాజయ్య (68), కొత్తూరు మార్కెట్ ప్రాంతంలో నివసించే ఎండీ.బియాబానీ (65), కొండపర్తిలో నీరటి అనసూర్య(58), వెల్లంపల్లిలో నూక సాంబయ్య (65) వడదెబ్బతో మృతి చెందారు.

హైదరాబాద్, ప్రభాత సూర్యుడు

### ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో

పెద్దపల్లి జిల్లా నాగారానికి చెందిన మల్యాల సత్తమ్మ (78), రొంపికుంటకు చెందిన కొండి లక్ష్మి (75), చిప్ప శ్రీనివాస్ (35), ధూళికట్టకు చెందిన గంధ్ర సత్తెమ్మ (65), కొత్తపల్లికి చెందిన పిన్‌రెడ్డి అశ్విని (33), రాయికల్‌కు చెందిన గద్దె భూమక్క (75), పోచమ్మవాడకు చెందిన ఎద్దండి రాజవ్వ (85), కాల్వశ్రీరాంపూర్‌కు చెందిన కనుకయ్య(60), రామగుండం యైటింక్లయిన్‌కాలనీలో ఆటో డ్రైవర్ ముత్యం అశోక్ (39), గోదావరిఖనిలో కూరెళ్ల సంపత్ (50), అశోక్‌నగర్‌లో బొజ్జ శంకరయ్య(70) వడదెబ్బతో చనిపోయారు.




### సిద్దిపేట జిల్లాలో

సిద్దిపేట జిల్లా చౌటపల్లిలో చల్లగొండ లక్ష్మణ్‌రావు (59), హుస్నాబాద్‌లో పోశవేని సహదేవ్(64), నిజామాబాద్ జిల్లా చౌడ్‌తండాలో ధరావత్ బుజ్జి (42), యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులో వెంకటేశ్ అలియాస్ చిన్న (47),వానరాశి రత్నమ్మ(52), ధర్మోజిగూడెంలో కృష్ణవేణి(60) , సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో ఏర్పుల శివ(40), ఇస్తాళపురంలో ఐలయ్య (66) వడదెబ్బతో మృతి చెందారు,

### ఉమ్మడి ఖమ్మం జిల్లాలో

ఇల్లూరులో కొరివి అచ్చయ్య (90), పైనంపల్లిలో బీమాల వెంకటేశ్వర్లు (43), ఖమ్మం పాత బస్టాండ్‌లో గురుజాల కొండలు (50), బూర్గంపాడులో నోముల వంశీకృష్ణ (33), సారపాక ప్రధానకూడలి సమీపాన గుర్తు తెలియని వ్యక్తి, పాల్వంచలో కాగితాలు ఏరుకొని జీవించే గుర్తు తెలియని వ్యక్తి (50), అశ్వారావుపేటలో ఎస్.కే.షాహిదా (65), మామిడిగుండాలలో ముక్తి పూర్ణ (35), రుద్రంపూర్‌లో ఎన్.రజినీకాంత్ (36) వడదెబ్బతో కన్నుమూశారు.

### అశ్వరావుపేటలో

రావుపేటలో వడదెబ్బతో నియోజకవర్గంలో సోమవారం ఇద్దరు మరణించారు. వివరాల ప్రకారం అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరా కాలనీకి చెందిన భోగి మంగ (65) కూలి పనులు చేసి ఇంటికి వస్తుండగ తీవ్రమైన వేసవి తాపంతో ఇంటికి వచ్చేసరికి ఎండ దెబ్బకు గురై మృత్యువాత పడింది. అలాగే దమ్మపేట మండలంలోని చలమప్ప గూడెం గ్రామానికి చెందిన బండారి నాగలక్ష్మి (48) తన భర్తతో కలిసి పొలం పనులకు వెళ్లి తిరిగి వస్తుండగా తీవ్రమైన వేడికి ఇంటికి వచ్చేసరికి వాంతులు అవడంతో పూర్తి డిహైడ్రేషన్ వలన హాస్పిటల్ కు తరలించేలాగా మరణించింది.

### ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో

బాదంపల్లిలో దాది నరేశ్ (39), జెండా వెంకటాపూర్‌లో లాటుకూరి కిరణ్(30), కుమురంభీం జిల్లా పారిగాంలో ఎల్కరి అశోక్, జక్కాపూర్‌లో పిప్రె సాయినాథ్(45), మంచిర్యాల జిల్లా ముత్యంపల్లిలో మందరాజు (49), నిర్మల్ జిల్లా కడెంలో గుర్తుతెలియని వ్యక్తి, జన్నారం మండలంలో గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందాడు. మరణించిన ది.

## భూదాన్ భూముల వ్యవహారం..

### ఈడీ విచారణకు ఐఏఎస్ అధికారి

హైదరాబాద్, మే 25 ప్రభాత సూర్యుడు : భూదాన్ భూముల వ్యవహారంలో ఈడీ(ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్) దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసుకు సంబంధించి సీనియర్ ఐఏఎస్ అధికారి అమోయ్ కుమార్.. సోమవారం ఈడీ విచారణకు హాజరయ్యారు. భూదాన్ భూముల వ్యవహారంలో మనీ లాండరింగ్ కోణంలో ఐఏఎస్ అధికారిని ఈడీ విచారిస్తోంది. అమోయ్ కుమార్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా ఉన్న సమయంలో జరిగిన అక్రమ భూమి బదిలీలపై ఈడీ దర్యాప్తు చేస్తోంది. 2024లో అమోయ్ కుమార్‌ను పలుమార్లు ఈడీ అధికారులు విచారించిన విషయం తెలిసిందే.



## కేంద్ర ప్రభుత్వ దుర్మార్గమైన విధానాలతో రైతాంగం కష్టాల్లో ఉన్నారు: మంత్రి తుమ్మల

ఖమ్మం జిల్లా, ప్రభాత సూర్యుడు: దేశంలో అన్నిరకాల పంటలను తమ ప్రభుత్వం మాత్రమే కొనుగోలు చేస్తోందని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. వరిధాన్యం కొనుగోళ్లు ఆలస్యం కావడానికి ప్రధాన కారణం కేంద్ర ప్రభుత్వమేనని ధ్వజమెత్తారు. ఇప్పుడు సిగ్గులేకుండా బీజేపీ నేతలు బస్సుయాత్రలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. పశ్చిమాసియా యుద్ధ ప్రభావంతో కనీసం గన్నీ బ్యాగులు తీసుకురాలేని పరిస్థితి ఉందని అన్నారు. కేంద్రప్రభుత్వ దుర్మార్గమైన విధానాల కారణంగానే రైతాంగం కష్టాల్లో ఉన్నారని తెలిపారు. కనీసం డీజిల్ ఇవ్వకపోవటంతో ఎక్కడికక్కడా ధాన్యం రవాణా ఆగిపోయిందని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ నేతలకు రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని ధ్వజమెత్తారు.



# నగరంలో పుట్టగొడుగుల్లా రిహాబ్ సెంటర్లు..!

**అనుమతులు లేకుండానే ఇన్‌పేషెంట్ సేవలు..?**
**వైద్య నిపుణులు లేకుండానే చికిత్సల పేరుతో లక్షల వసూళ్లు..!**
**జిల్లా వైద్య అధికారుల పర్యవేక్షణ ఎక్కడ..?**
**రిహాబ్ మాఫియాపై చర్యలు ఎప్పుడు..?**




ప్రభాత సూర్యుడు ప్రత్యేక ప్రతినిధి – హైదరాబాద్/రంగారెడ్డి/మెడ్చల్-మల్కాజ్గిరి :
నగరంలో "రిహాబిలిటేషన్", "చైల్డ్ డెవలప్మెంట్", "ఫిజియో రిహాబ్", "డి–అడిక్షన్", "బిహేవియర్ థెరపీ", "న్యూరో రిహాబ్", "స్పోర్ట్స్ రిహాబ్" వంటి పేర్లతో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న రిహాబిలిటేషన్ కేంద్రాలపై తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. సరైన అనుమతులు, అర్హత కలిగిన వైద్య నిపుణులు లేకుండానే పలు రిహాబ్ సెంటర్లు నగరంలో విచ్చలవిడిగా కొనసాగుతున్నాయన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.
కొన్ని కేంద్రాలు "ఇన్ పేషెంట్ రిహాబిలిటేషన్", "డార్మిటరీ", "అడ్వాన్స్డ్ ట్రీట్మెంట్ వింగ్", "చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్", "స్పీచ్ థెరపీ", "బిహేవియర్ థెరపీ", "సైకాలజికల్ కౌన్సెలింగ్", "న్యూరో రిహాబ్", "స్పోర్ట్స్ రిహాబ్" పేర్లతో భారీగా ప్రచారం చేసుకుంటూ ప్రజలను ఆకర్షిస్తున్నాయి. అయితే వీటిలో ఎన్ని కేంద్రాలకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ (డి యం హెచ్ ఓ) అనుమతులు ఉన్నాయి..? ఎన్ని కేంద్రాలు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ నిబంధనల ప్రకారం నడుస్తున్నాయి..? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**అర్హతలేని వ్యక్తులే "డాక్టర్లు"గా చలామణి..?**
పలు రిహాబ్ సెంటర్లలో ప్రత్యేక వైద్య నిపుణులు, సైకియాట్రిస్టులు, పీడియాట్రిషన్లు, న్యూరో నిపుణులు లేకుండానే చికిత్సలు అందిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. కొందరు నిర్వాహకులు "థెరపిస్టులు", "రిహాబ్ ఎక్స్పర్ట్స్", "చిరోప్రాక్టర్స్" పేర్లతో ప్రజల ముందు డాక్టర్లుగా చలామణి అవుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఆటిజం, ఏ డి హెచ్ డి, మానసిక సమస్యలు, మాట్లాడే లోపాలు, కదలికల సమస్యలు, వ్యసనాల బాధితుల బలహీనతలను ఆసరాగా చేసుకుని భారీ మొత్తాల్లో డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. నెలకు వేల రూపాయల నుంచి లక్షల రూపాయల వరకు ప్యాకేజీలు వసూలు చేస్తున్నట్లు బాధిత కుటుంబాలు చెబుతున్నాయి.

**ఇన్ పేషెంట్ సర్వీసులు.. కానీ భద్రతా ప్రమాణాలు ఎక్కడ..?**
కొన్ని రిహాబ్ సెంటర్లు రోగులను రోజుల తరబడి ఉంచుతూ "ఇన్ పేషెంట్" సేవలు కూడా నిర్వహిస్తున్నట్లు సమాచారం. అయితే అక్కడ ఫైర్ సేఫ్టీ ఉందా..?, అత్యవసర వైద్య సదుపాయాలు ఉన్నాయా..?, అర్హత కలిగిన నర్సింగ్ సిబ్బంది ఉన్నారా..?, ఎమర్జెన్సీ డాక్టర్ అందుబాటులో ఉన్నారా..?, ప్రభుత్వ అనుమతులు ఉన్నాయా..? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.
వైద్య నిబంధనల ప్రకారం రోగులను అడ్మిట్ చేసి చికిత్స చేయాలంటే సంబంధిత ఆరోగ్య శాఖ అనుమతులు, ఫైర్ ఎన్ఓసి, భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా ఉండాల్సి ఉన్నప్పటికీ, చాలా కేంద్రాలు కేవలం బోర్డులు పెట్టుకుని నిర్వహిస్తున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

**కోట్ల వ్యాపారంగా మారిన రిహాబ్ రంగం..?**
సాధారణ డాక్టర్ల కంటే కూడా కొందరు రిహాబిటేషన్ సెంటర్ నిర్వాహకులు కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారన్న ఆరోపణలు నగరంలో వినిపిస్తున్నాయి. వ్యసనాలు, పిల్లల మానసిక సమస్యలు, శారీరక లోపాలు, స్పీచ్ సమస్యలు వంటి అంశాలను ఆధారంగా చేసుకుని ఒక పెద్ద మెడికల్ మాఫియా వ్యాపారం కొనసాగుతోందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కొన్ని కేంద్రాల్లో సరైన రికార్డులు లేకపోవడం, రోగుల వైద్య వివరాలు నిర్వహించకపోవడం, అర్హతలేని సిబ్బందితో థెరపీలు, కచిచిన్సిలింగ్లు చేయించడం వంటి అంశాలు కూడా వెలుగుచూస్తున్నట్లు సమాచారం.

**వైద్య అధికారుల అండదండలతోనే అక్రమాలు కొనసాగుతున్నాయా..?**
అత్యంత ఆందోళన కలిగించే అంశం జిల్లా వైద్య యంత్రాంగం పర్యవేక్షణ లోపం, క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి, లైసెన్సులు, అర్హతలు, భద్రతా ప్రమాణాలు పరిశీలించాల్సిన అధికార యంత్రాంగం అటువైపు కన్నెత్తి చూడడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొంతమంది రిహాబ్ సెంటర్ నిర్వాహకుల తాయిలాలకు అలవాటు పడి వైద్య అధికారులు మౌనం వహిస్తున్నారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఫిర్యాదులు వచ్చినా తనిఖీలు కేవలం కాగితాలకే పరిమితమవుతున్నాయా..? అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.


**అక్రమ రిహాబ్ సెంటర్లపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలన్న డిమాండ్**
నగరంలో అనుమతులు లేకుండా కొనసాగుతున్న రిహాబిటేషన్ సెంటర్లపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, ఫైర్ శాఖ, పోలీస్ శాఖ సంయుక్తంగా ప్రత్యేక దాడులు నిర్వహించాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. నిబంధనలు పాటించని కేంద్రాలకు నోటీసులు జారీ చేసి, అవసరమైతే సీజ్ చేసే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రజల ప్రాణాలు, పిల్లల భవిష్యత్తు, మానసిక ఆరోగ్యం, వ్యసన బాధితుల పునరావాసం వంటి సున్నితమైన అంశాలతో ముడిపడి ఉన్న ఈ రిహబ్ నిర్వహణ కేంద్రాలపై ప్రభుత్వం కఠిన నియంత్రణలు తీసుకురాకపోతే మరిన్ని అక్రమాలు వెలుగుచూసే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## నూతన డీజీపీ సి.వి ఆనంద్‌కు శుభాకాంక్షలు

**– మర్యాదపూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ క్యామ మల్లేష్**

రంగారెడ్డి -- ప్రభాత సూర్యుడు తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా నియమితులైన సి.వి ఆనంద్‌ను బీఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ క్యామ మల్లేష్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన సి.వి ఆనంద్ సమర్థవంతమైన సేవలు అందించి రాష్ట్ర పోలీస్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. అనంతరం పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

## రాష్ట్ర వక్స్ బోర్డ్ చైర్మన్‌ను కలిసిన మొహమ్మద్ అయూబ్




ప్రభాత సూర్యుడు హైదరాబాద్:
తెలంగాణ రాష్ట్ర వక్స్ బోర్డ్ చైర్మన్‌ను సోమవారం మర్యాదపూర్వకంగా కలిసిన వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ అయూబ్, పి.ఏ బాలు, అలాగే ఆయనకు సన్నిహితుడిగా గుర్తింపు పొందిన ప్రియ శిష్యుడు ఐత క్రాంతి కలిసి తెలంగాణ రాష్ట్ర వక్స్ బోర్డ్ చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. సమావేశంలో పరస్పర అభిప్రాయాల మార్పిడి జరిగినట్లు సమాచారం. సామాజిక, ప్రజా సంబంధిత అంశాలతో పాటు భవిష్యత్తులో సమన్వయంతో ముందుకు సాగే అంశాలపై కూడా చర్చించినట్లు తెలిసింది. ఈ సందర్భంగా నాయకులు చైర్మన్‌కు అభినందనలు తెలియజేస్తూ ఆయన బాధ్యతల నిర్వహణ విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ప్రజలకు చేరువయ్యే విధంగా సేవా కార్యక్రమాలు కొనసాగాలని సూచించినట్లు సమాచారం. సమావేశం ఆత్మీయ వాతావరణంలో జరిగినట్లు పాల్గొన్న వారు పేర్కొన్నారు.

## రౌడీ షీటర్లకు సీఐ రంజిత్ కుమార్ కౌన్సిలింగ్



ప్రభాత సూర్యుడు హన్మకొండ:
ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన రౌడీ షీటర్లకు పోలీసులు ప్రత్యేక కౌన్సిలింగ్ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుబేదారి ఇన్స్పెక్టర్ ఎం.రంజిత్ కుమార్ హాజరై రౌడీ షీటర్లతో నేరుగా మాట్లాడారు. సమాజంలో శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని, చట్టాన్ని గౌరవిస్తూ బాధ్యతాయుతంగా జీవనం సాగించాలని సూచించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ ఎం.రంజిత్ కుమార్ మాట్లాడుతూ.. నేర కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఎలాంటి ఉపేక్ష ఉండదని స్పష్టం చేశారు. గొడవలు, బెదిరింపులు, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే చర్యలు, అక్రమ వ్యవహారాలు వంటి అంశాల్లో పాల్గొంటే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రౌడీ షీటర్లుగా నమోదైన వ్యక్తులు తమ గతాన్ని మార్చుకుని సమాజంలో మంచి పౌరులుగా గుర్తింపు పొందేలా జీవన విధానాన్ని మార్చుకోవాలని సూచించారు. అదేవిధంగా భూకబ్జాలు, జూదం, అక్రమ మద్యం సంబంధిత కార్యకలాపాలు, ఇతర చట్టవిరుద్ధ చర్యలకు పూర్తిగా దూరంగా ఉండాలని ఆదేశించారు. నేరాలకు పాల్పడటం వల్ల వ్యక్తిగత జీవితం మాత్రమే కాదు కుటుంబాలు కూడా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వివరించారు. సమాజంలో ప్రశాంత వాతావరణం కొనసాగేందుకు ప్రతి ఒక్కరూ చట్టాలను పాటించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. ప్రజల భద్రతను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటూ సుబేదారి పోలీసులు నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తున్నారని ఇన్స్పెక్టర్ తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అంశాలపై నిరంతర నిఘా కొనసాగుతుందని, ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. సమాజంలో ప్రశాంత వాతావరణం నెలకొనేందుకు పోలీసులకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## రంగారెడ్డి జిల్లా ప్రజావాణికి 101 ఫిర్యాదులు



రంగారెడ్డి జిల్లా – ప్రభాత సూర్యుడు సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 101 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే ప్రజావాణి కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రజల నుండి అందిన వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా నిరంతరం సమీక్షిస్తూ త్వరితగతిన పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. ప్రజావాణిలో రెవెన్యూ శాఖకు సంబంధించిన 37 దరఖాస్తులు, ఇతర శాఖలకు చెందిన 64 దరఖాస్తులు అందగా, మొత్తం 101 ఫిర్యాదులు నమోదు అయ్యాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి (లోకల్ బాడీస్), వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పింఛన్ లబ్ధిదారులకు ఎఫ్ఆర్ఎస్ ధృవీకరణ

**– మే 29 నుంచి జూన్ 1 వరకు ప్రత్యేక కార్యక్రమం**
**– స్థానిక వార్డు కార్యాలయాల్లో ప్రత్యేక కేంద్రాల ఏర్పాటు**

బడంగ్‌పేట్ -- ప్రభాత సూర్యుడు:బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలోని పూర్వపు




బడంగ్‌పేట్ మున్సిపాలిటీకి చెందిన పింఛన్ లబ్ధిదారుల ధృవీకరణ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది. ప్రభుత్వ మార్గదర్శకాలు, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎఫ్ఆర్ఎస్ (ఫేస్ రికగ్నైజేషన్ సిస్టం) విధానంలో ఈ నెల 29వ తేదీ నుంచి జూన్ 1వ తేదీ వరకు సంబంధిత వార్డు కార్యాలయాల్లో ప్రత్యేక ధృవీకరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. పింఛన్ లబ్ధిదారులు తమకు కేటాయించిన కేంద్రాలకు నిర్ణీత తేదీల్లో హాజరై ధృవీకరణ ప్రక్రియ పూర్తి చేసుకోవాలని సూచించారు. ధృవీకరణకు హాజరయ్యే సమయంలో ఆధార్ కార్డు సహా అవసరమైన పత్రాలను వెంట తీసుకురావాలని తెలిపారు. అల్మాస్‌గూడ, నాదర్‌గుల్, కుర్మల్‌గూడ, గుర్రంగూడ, బడంగ్‌పేట్, బాలాపూర్, మల్లాపూర్, వెంకటాపూర్ ప్రాంతాలకు సంబంధించి ఆయా వార్డు కార్యాలయాల్లో ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో లబ్ధిదారులు సహకరించాలని కోరారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన గజ్జి భాస్కర్ యాదవ్

**– యాదవ్ సహకార సంస్థ కార్పొరేషన్ వైస్ చైర్మన్ గా బాధ్యతలకు కృతజ్ఞతలు**



హాయత్ నగర్ -- ప్రభాత సూర్యుడు:తెలంగాణ రాష్ట్ర యాదవ్ సహకార సంస్థ కార్పొరేషన్ వైస్ చైర్మన్‌గా అవకాశం కల్పించినందుకు గజ్జి భాస్కర్ యాదవ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని రాష్ట్ర సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు ముఖ్యమంత్రికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. యాదవ్ సామాజిక వర్గ అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ కృషి చేస్తానని గజ్జి భాస్కర్ యాదవ్ పేర్కొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమానికి పలువురు అధికారులు డుమ్మా

**ఖాళీ కుర్చీల దర్శనంతో ప్రజల్లో అసంతృప్తి.**

సింగరేణి మే 25 ప్రభాత సూర్యుడు.సింగరేణి మండల తహశీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి పలువురు అధికారులు డుమ్మా. మండల పరిధిలోని ప్రజలు వివిధ సమస్యల పరిష్కారానికి ప్రజావాణికి వచ్చి వారి వినతి పత్రం అందించడంలో అధికారులు లేకపోవడంతో ప్రజలు అసంతృప్తి నెలకుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజావాణి కార్యక్రమం మండల కార్యాలయాలలో నిర్వహించాలని చెప్పినప్పటికీ ప్రజావాణికి అధికారులు రాకపోవడంతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు తెలిపారు.



ప్రభుత్వ అధికారులు రాక కోసం గంటల తరబడి అర్జిదారులు ఎదురుచూడడం గమనార్హం. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై జిల్లా కలెక్టర్ స్పందించి ప్రజావాణి కార్యక్రమం సజీవుగా సాగేందుకు అధికారులు అందుబాటులో ఉండేదిగా చరవ చూపాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# బస్తీలో నాలా పనుల పరిశీలన

**ముంపు సమస్యల శాశ్వత పరిష్కారమే లక్ష్యం : ఎమ్మెల్యే కేపీ వివేకానంద్**



కుత్బుల్లాపూర్ ప్రభాత సూర్యుడు నిర్భయవార్త ప్రతినిధి: సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని గంపల బస్తీలో కొనసాగుతున్న నాలా నిర్మాణ పనులను బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పరిశీలించారు. పనుల పురోగతిని అధికారులతో సమీక్షిస్తూ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాలాల నిర్మాణం ద్వారా వర్షాకాలంలో ముంపు తీవ్రతను తగ్గించడంతో పాటు ప్రాంత అభివృద్ధి వేగవంతం అవుతుందని తెలిపారు. గత పన్నెండేళ్లలో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రణాళికాబద్ధంగా నాలాల అభివృద్ధి చేపట్టినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే ఎక్కువ భాగంలో పనులు పూర్తయ్యాయని, పూర్తి స్థాయి నాలా అభివృద్ధి ద్వారా నియోజకవర్గాన్ని "జీరో ముంపు రహిత ప్రాంతం"గా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు.నిర్మాణ పనుల్లో పర్యవేక్షణ లోపాలు, అలసత్వంపై అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే, విస్తరణ పనులతో పాటు నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నాణ్యత ప్రమాణాలతో పనులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ లావణ్య, ఇంజనీరింగ్ ఎస్ఈ సక్కుభాయ్, వివిధ శాఖల అధికారులు, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు పోలే శ్రీకాంత్, మైనారిటీ నాయకుడు షేక్ ఇస్మాయిల్, సీనియర్ నాయకులు బలరాం రెడ్డి, గుబ్బల లక్ష్మీనారాయణ, అడప శేషు, దుర్గారావు, రంగా, వెంకట్ రెడ్డి, రఘు శంకర్, ప్రసాద్, మణికంఠ, నదీమ్, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.



# సుంకర నరేష్‌కు అంతర్జాతీయ అవార్డు

**సామాజిక సేవలకు గుర్తింపుగా ప్రతిష్టాత్మక సత్కారం**

కాప్రా ప్రభాత సూర్యుడు హైకోర్టు న్యాయవాది, మానవ హక్కుల కార్యకర్త, సామాజిక సేవకుడు, కాప్రాకు చెందిన సుంకర నరేష్‌కు ప్రతిష్టాత్మక అంతర్జాతీయ అవార్డు లభించింది. సమాజ సేవలో విశిష్ట కృషి చేస్తున్న ఆయనను లండన్ పార్లమెంట్ వెస్ట్‌మినిస్టర్ గుర్తింపు పొందిన "బీ ది చేంజ్ వెల్ఫేర్ సొసైటీ" ఘనంగా సత్కరించింది.సంస్థ స్థాపకుడు రామ్ కళ్యాణ్ చల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన "ఏ డికేడ్ ఆఫ్ ట్రాన్స్‌ఫర్మేషన్" కార్యక్రమంలో పదేళ్ల సామాజిక సేవా ప్రయాణాన్ని, అంతర్జాతీయ మానవతా సహకారాన్ని గుర్తు చేస్తూ ఈ అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమానికి లండన్ పార్లమెంట్ సభ్యుడు జిమ్ డిక్సన్, లార్డ్ ఉదయకుమార్ నాగరాజు మద్దతు తెలిపారు. ఆదివారం మాదాపూర్ మహీంద్రా క్యాంపస్‌లో జరిగిన కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని స్వీకరించిన సుంకర నరేష్, విద్యార్థులు, మాజీ సైనికులు, వెనుకబడిన వర్గాల ప్రజలు, మూగజీవుల సంక్షేమం కోసం తాను చేపడుతున్న సేవా కార్యక్రమాలకు లభించిన గుర్తింపుగా ఈ అవార్డును అభివర్ణించారు. యువత సరైన దిశలో ముందుకు సాగేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజంలో ఆదర్శంగా నిలుస్తున్న ఆయన సేవలను నిర్వాహకులు ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంతర్జాతీయ స్థాయిలో సేవలందిస్తున్న సంస్థ నుంచి అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ గుర్తింపు తన సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగించేందుకు కొత్త ఉత్సాహాన్ని, బాధ్యతను కలిగించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ దుద్దిళ్ల శ్రీనుబాబు, అరుణోదయ కళాకారిణి విమలక్క, సంస్థ సభ్యులు సుహాసిని, దేవ్, స్వప్న, దినేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పాలిసెట్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో సత్తా చాటిన రాహుల్ విజ్ఞాన్ విద్యార్థి .

చర్ల మే 25 ప్రభాత సూర్యుడు తెలంగాణ రాష్ట్ర సాంకేతిక విద్యామండలి ఇటీవల విడుదల చేసిన 'ఏ+ గ్రూహ్‌జజు-2026' ఫలితాల్లో , చర్ల మండల కేంద్రంలోని "రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం"పదో తరగతి విద్యార్థి పి. నిశాంత్ రెడ్డి రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ర్యాంక్ సాధించి పాఠశాలకు, చర్ల మండలానికి ఘనమైన కీర్తిని చేకూర్చారు.ఇటీవల విడుదలైన ఫలితాల్లో నిశాంత్ రెడ్డి అసాధారణ ప్రతిభ కనబరిచి, వీదీఊ్రజ (అగ్రికల్చర్) విభాగంలో రాష్ట్రస్థాయిలో 678వ ర్యాంక్ కైవసం చేసుకుని సత్తా చాటాడు.రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ర్యాంక్ సాధించిన నిశాంత్ రెడ్డిని సోమవారం రాహూల్ విద్యాలయం వ్యవస్థాపకులు డాక్టర్ డి.యన్. కుమార్ మరియు డాక్టర్ ప్రతిభ, అలాగే పాఠశాల ఎడ్యుకేషనల్ డైరెక్టర్ టి.వి.పి.సి. శాస్త్రి, నిశాంత్ రెడ్డికి తమ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ వర్మ రాజు , కొసరాజు హరిచరణ్, వైస్ ప్రిన్సిపాల్ యం.వి.యల్. నరసింహారావు, ఉపాధ్యాయులు బిట్రగుంట క్రాంతికుమార్, అద్దంకి బోసు బాబు మరియు ఉపాధ్యాయ బృందం అంతా కలిసి రాష్ట్రస్థాయి ర్యాంకర్ పి. నిశాంత్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛం అందించి ఆశీర్వదించారు.మా పాఠశాల విద్యార్థి నిశాంత్ రెడ్డి మొదటి నుండి చదువులో ఎంతో క్రమశిక్షణ, పట్టుదల గలవాడని. ఉపాధ్యాయుల నిరంతర మార్గదర్శకత్వాన్ని పాటిస్తూ చదివి పదవ తరగతి లో 573 మార్కులతో మండల స్థాయి లో ద్వితీయ స్థానం పొందటమే కాక ఇప్పుడు పాలిటెక్నిక్ లో రాష్ట్రస్థాయి లో 678వ ర్యాంక్ సాధించడం మన రాహుల్ విజ్ఞాన్ విద్యాలయానికే కాకుండా చర్ల మండల ప్రజలందరికి ఎంతో గర్వకారణమని ఉపాధ్యాయిలు తెలిపారు.భవిష్యత్తులో నిశాంత్ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, తల్లిదండ్రులకు, ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు…ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందంతో పాటు విద్యార్థి తల్లిదండ్రులు, తోటి విద్యార్థినీ విద్యార్థులు నిశాంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియ జేశారరు.



# ఆగస్టు 15లోపు యాతాలకుంట టన్నెల్ లైనింగ్ పనులు పూర్తి చేయాలి!

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు**
**వచ్చే వర్షాకాలానికే బేతుపల్లి చెరువుకు గోదావరి జలాలు చేరాలి**
**యాతాలకుంట టన్నెల్ ను పరిశీలించిన మంత్రి తుమ్మల**











సత్తుపల్లి మే 25 (ప్రభాత సూర్యుడు)ఆగస్టు 15లోపు యాతాలకుంట టన్నెల్ లైనింగ్ పనులను ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు.సత్తుపల్లి మండలం యాతాలకుంట గ్రామంలో నిర్మాణంలో ఉన్న యాతాలకుంట టన్నెల్ ను సోమవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు అంకిత్,దివాకర్ టిఎస్, , అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ లను వెంట తీసుకొని మంత్రి స్వయంగా ట్రాక్టర్ నడుపుకుంటూ టన్నెల్ లోపలికి వెళ్లి పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలు అందించడం ఇక్కడి ప్రజల చిరకాల స్వప్నమని అన్నారు. ఏటూరునాగారం నుంచి పాపికొండల వరకు గోదావరి పరివాహక ప్రాంతం ఉన్నప్పటికీ ఇప్పటి వరకు ఆ జలాలను వినియోగించు కోలేకపోయామని తెలిపారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ ఖమ్మం సరిహద్దుల వరకు వచ్చినా సిల్ట్ సమస్యలు, ఇతర ప్రాంతాల ఆయకట్టు కారణంగా జిల్లాకు నీరు అందలేదని అన్నారు.నాగార్జునసాగర్ ఎడమ కాలువ కొంత మేర ఉపశమనం ఇచ్చినా, ఖమ్మం జిల్లా ఎత్తైన ప్రాంతంలో ఉండటంతో గోదావరి జలాలను వినియోగించుకోవాలంటే లిఫ్ట్ ఇరిగేషన్ మాత్రమే మార్గమని తెలిపారు. ఎన్టీఆర్ హయాం నుంచి ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరకు ప్రతి ముఖ్యమంత్రిని ఖమ్మం జిల్లాకు లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేయాలని కోరుతూ పోరాడానని అన్నారు .1997-98లో నాగార్జున సాగర్ నుంచి శ్రీశైలం రైట్ లైన్ కెనాల్ వరకు లిఫ్ట్ పనులను రెండున్నర సంవత్సరాల్లో పూర్తి చేశామని, అదే సమయంలో దేవాదుల, దుమ్ముగూడెం లిఫ్ట్ ప్రాజెక్టులను ప్రతిపాదించామని తెలిపారు. నిధుల కొరత కారణంగా అప్పట్లో దేవాదుల ప్రాజెక్ట్ మాత్రమే ప్రారంభమైందన్నారు. వైఎస్సార్ హయాంలో దుమ్ముగూడెం ప్రాజెక్టును ఇందిరాసాగర్, రాజీవ్ సాగర్ పేర్లతో తీసుకువచ్చారని, రాష్ట్ర విభజన అనంతరం ఇందిరాసాగర్ హెడ్‌వర్క్స్ ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లిపోవడంతో పాటు అవసరమైన అనుమతులు కూడా లేకపోవడంతో ప్రాజెక్ట్ ముందుకు సాగలేదని అన్నారు.రాష్ట్ర ఏర్పాటు అనంతరం అప్పటి ముఖ్యమంత్రిపై ఒత్తిడి తెచ్చి దుమ్ముగూడెం ప్రాజెక్టను ముందుకు తీసుకువచ్చామని, ఈ ప్రాంతానికి శ్రీ సీతారాములతో ఉన్న అనుబంధం కారణంగా దీనికి సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అని పేరు పెట్టామని తెలిపారు. 2016లో 13 వేల కోట్ల పరిపాలనా అనుమతులు వచ్చినప్పటికీ గత ప్రభుత్వ హయాంలో పనులు చాలా నెమ్మదిగా సాగాయని అన్నారు. 100 కిలోమీటర్ల ప్రధాన కాలువ, మూడు పంప్ హౌస్‌లు మాత్రమే పూర్తయ్యాయని, ప్రస్తుతం నాలుగో పంప్ హౌస్ పనులు కొనసాగుతున్నాయని, వాటిని పూర్తి చేస్తామని చెప్పారు. సత్తుపల్లి ట్రంక్‌లో భాగమైన యాతాలకుంట టన్నెల్ ద్వారానే ప్రధాన కాలువ నుంచి నీరు సరఫరా అవుతుందని వివరించారు.గత ప్రభుత్వం టన్నెల్ నిర్మించాలా, పైపులైన్ వేయాలా అనే విషయంలో నిర్ణయం తీసుకోలేదని, భద్రాచలం పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఒత్తిడి తీసుకువచ్చి పెండింగ్ పనులను ప్రారంభించామని తెలిపారు. ఇప్పటికే ఈ ప్రాజెక్టుపై 10 వేల కోట్లు ఖర్చు చేశామని, మరో 7 నుంచి 8 వేల కోట్లు వెచ్చిస్తే కాలువల పనులు పూర్తి చేసి ప్రాజెక్టును పూర్తి స్థాయిలో పూర్తి చేయవచ్చని అన్నారు .రాజీవ్ లింక్ కాలువను ఆరు నెలల్లో పూర్తి చేశామని, వచ్చే జూన్ నాటికి గోదావరి జలాలతో వైరా ప్రాజెక్టును నింపి లక్షన్నర ఎకరాలకు సాగునీరు అందిస్తామని తెలిపారు. యాతాలకుంట టన్నెల్ పూర్తైతే మరో లక్ష ఎకరాలకు గోదావరి జలాలు అందుతాయని పేర్కొన్నారు.యాతాలకుంట టన్నెల్ పనులు 16 నెలల క్రితం ప్రారంభమై, ఏజెన్సీ అధికారులు రాత్రింబవళ్లు కష్టపడి టన్నెల్ నిర్మాణాన్ని పూర్తి చేశారని అభినందించారు. టన్నెల్ లైనింగ్ పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని, రెండు వైపులా పనులు వేగవంతం చేయాలని సూచించారు. వచ్చే వర్షాకాలానికే యాతాలకుంట టన్నెల్ ద్వారా గోదావరి జలాలు బేతుపల్లి చెరువుకు చేరాలనేది తన కోరిక అని అన్నారు.ప్రధాన కాలువ భూసేకరణ పూర్తి చేసిన కలెక్టర్లకు మంత్రి అభినందనలు తెలిపారు. డిస్ట్రిబ్యూటరీ కాలువల కోసం ఇంకా 11వేల ఎకరాల భూమి అవసరమని, భూసేకరణపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. గత ప్రభుత్వం డిస్ట్రిబ్యూటరీ కాలువలను నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం సవరించిన అంచనాలకు ఆమోదం తెలిపిందని తెలిపారు.మొదట పినపాక, తరువాత కొత్తగూడెం, అశ్వారావుపేట నియోజకవర్గాలకు ఈ ఏడాదిలోనే ప్రయోజనం చేకూరుతుందని,

కాలువల పనులు త్వరగా పూర్తవ్వాలంటే ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధులు రైతులతో సమన్వయం చేసి భూసేకరణకు సహకరించాలని కోరారు.యాతాలకుంట టన్నెల్ లైనింగ్ పనులు ఆగస్టు 15లోపు పూర్తి చేయాలని, ఏ సమస్య వచ్చినా వెంటనే ఎమ్మెల్యేలు, కలెక్టర్ల దృష్టికి తీసుకురావాలని ఏజెన్సీకి సూచించారు. భూమి ఇచ్చిన రైతులకు మంచి పరిహారం అందిస్తున్నామని, ప్రాజెక్ట్ కోసం రైతులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మొత్తం 7 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని, జూలూరుపాడు టన్నెల్ పూర్తైతే పాలేరు వరకు గోదావరి జలాలు చేరుతాయని, ఖమ్మం జిల్లాలో మొత్తం 10 లక్షల ఎకరాలు సాగునీటి పరిధిలోకి వస్తాయని మంత్రి తెలిపారు.జూలూరుపాడు టన్నెల్ టెండర్ ప్రక్రియ పూర్తయ్యిందని, యాతాలకుంట టన్నెల్ లైనింగ్ అనంతరం జూలూరుపాడు టన్నెల్ పనులు వేగవంతం అవుతాయని అన్నారు. భూసేకరణ సమస్యలను త్వరగా పరిష్కరించి పనులు పూర్తి చేయాలని సూచించారు. డిస్ట్రిబ్యూటరీ కాలువల పనులు స్థానిక ఎమ్మెల్యేలు, రైతుల సహకారంపైనే ఆధారపడి ఉన్నాయని చెప్పారు.గోదావరి జలాలు అందితే ఆయిల్‌పామ్ సాగు విస్తృతంగా పెరుగుతుందని, రైతుల ఆదాయం గణనీయంగా పెరుగుతుందని మంత్రి తెలిపారు. ఉద్యాన పంటలకు తక్కువ నీరు సరిపోతుందని, ఒక ఎకరం వరి సాగు నీటితో ఐదు ఎకరాల ఆయిల్‌పామ్ సాగు సాధ్యమవుతుందని అన్నారు . వరి సాగులో ఎరువులు, మార్కెటింగ్, అకాల వర్షాలు రైతులను ఇబ్బంది పెడుతున్నాయని అన్నారు.దేశంలో ప్రతి పంటను కొనుగోలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణేనని, వరి, మొక్కజొన్న, జొన్నలు, సన్‌ఫ్లవర్ వంటి పంటలను ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ధాన్యం కొనుగోళ్ల ఆలస్యమవుతున్నాయని విమర్శించారు. డీజిల్ సరఫరా, హమాలీల కొరత, గన్నీ బ్యాగుల సరఫరా తగ్గినా తెలంగాణ దేశంలో అత్యధిక ధాన్యం కొనుగోలు చేస్తున్న రాష్ట్రంగా నిలిచిందన్నారు.కేంద్ర ప్రభుత్వం కేవలం కనీస మద్దతు ధర ప్రకటిస్తోందే తప్ప పంటలను కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు. రైతుల సమస్యలను రాజకీయాలకు ఉపయోగించుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏసిపి వసుంధర, ప్రజా ప్రతినిధులు, ఇరిగేషన్ అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులు, రైతులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కౌకూర్ హరిజన్ బస్తీలో ప్రమాదకర విద్యుత్ వైర్ల తొలగింపు పనులు ప్రారంభం

**90కి పైగా కుటుంబాలకు ఉపశమనం**

కౌకూర్ ప్రభాత సూర్యుడు యాప్రాల్ డివిజన్ పరిధిలోని కౌకూర్ హరిజన్ బస్తీ, ఇందిరా కాలనీలో ఎన్నో సంవత్సరాలుగా ప్రజలను భయాందోళనలకు గురిచేస్తున్న ఇండ్ల పైభాగాల మీదుగా వెళ్తున్న ప్రమాదకర విద్యుత్ వైర్ల తొలగింపు పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మల్కాజిగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సామాజిక కార్యకర్త తుడిమెళ్ల మల్లికార్జున్ మాట్లాడుతూ, మైనంపల్లి హనుమంతరావు మార్గదర్శకత్వంలో ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందన్నారు. బస్తీలో నివసిస్తున్న పేద, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు సంవత్సరాలుగా విద్యుత్ వైర్ల మధ్య భయంతో జీవించేవారని తెలిపారు. ముఖ్యంగా చిన్నారులకు ప్రమాదకర పరిస్థితులు ఏర్పడటంతో పాటు ఇండ్లపై అదనపు అంతస్తులు నిర్మించుకునే అవకాశం కూడా లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. గత ఏడాది కాలంగా విద్యుత్ శాఖ అధికారులతో నిరంతరం ఫాలోఅప్ చేస్తూ సమస్య పరిష్కారానికి కృషి చేసినట్లు తెలిపారు. పలుమార్లు ప్రజాప్రతినిధుల దృష్టికి సమస్యను తీసుకెళ్లడంతో పాటు అధికారులతో సమన్వయం కొనసాగించడంతో పనులు ప్రారంభమయ్యాయని వెల్లడించారు.ప్రమాదకర విద్యుత్ వైర్ల స్థానంలో కొత్త బంచ్ కేబుల్స్ ఏర్పాటు పనులు చేపట్టడం ద్వారా 90కి పైగా కుటుంబాలకు ప్రత్యక్ష ప్రయోజనం కలగనుందని, ప్రజలకు భద్రతతో పాటు మెరుగైన జీవన వాతావరణం అందుబాటులోకి రానుందని చెప్పారు. ఈ కార్యక్రమానికి సహకరించిన డీఈ పాషా, ఏడీఈ ప్రభాకర్ రెడ్డి, ఏఈ లక్ష్మీభాయ్, లైన్ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ జనరల్ సెక్రటరీ శివరాజ్, సయ్యద్ అస్లాం, కిరణ్, రాజ్‌కుమార్, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## ఒక్క హీరోతో రెండు పాత్రలు..

## డ్యూయల్ రోల్‌తో దుమ్మురేపిన సినిమాలు



మన అభిమాన హీరోని వెండితెరపై ఒక్క పాత్రలో చూడటానికే థియేటర్లలో ఫ్యాన్స్‌కు రెండు కళ్లు సరిపోవు. మన అభిమాన హీరోని వెండితెరపై ఒక్క పాత్రలో చూడటానికే థియేటర్లలో ఫ్యాన్స్‌కు రెండు కళ్లు సరిపోవు. అలాంటిది అదే హీరో ఒకే సినిమాలో రెండు విభిన్న పాత్రల్లో కనిపిస్తే ఆ హంగామా మామూలుగా ఉండదు. అందుకే టాలీవుడ్‌లో డ్యూయల్ రోల్ సినిమాలకు ఎప్పుడూ విపరీతమైన క్రేజ్ ఉంటుంది. అప్పటి సీనియర్ ఎన్టీఆర్, ఏఎన్నార్ కాలం నుండి ఇప్పటి జనరేషన్ స్టార్ల వరకు డ్యూయల్ రోల్స్‌తో బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టించిన ఆ క్రేజీ సినిమాల ముచ్చట్లు ఇప్పుడు చూద్దాం.. ఎన్టీఆర్, ఏఎన్నార్‌ల మార్క్ ద్విపాత్రాభినయం: తెలుగు సినిమాలో డ్యూయల్ రోల్‌కు ఒక పక్కా సక్సెస్ ఫార్ములా తెచ్చింది సీనియర్ ఎన్టీఆర్ అనే చెప్పాలి. ఇక ఆయన నటించిన సర్దార్ పాపారాయుడు, కొండవీటి సింహం, జస్టిస్ చౌదరి వంటి చిత్రాలలో తండ్రీకొడుకులుగా, విభిన్న శైలి పాత్రల్లో ఎన్టీఆర్ నటన అద్భుతంగా ఉండి బాక్సాఫీస్‌ను షేక్ చేశాయి. అలాగే అక్కినేని నాగేశ్వరరావు సైతం తన ఇద్దరు మిత్రులు, బాపు దర్శకత్వంలో వచ్చిన 'బుద్ధిమంతుడు' చిత్రాలలో ద్విపాత్రాభినయం చేసి ప్రేక్షకులను మెప్పించారు.


సూపర్ స్టార్ కృష్ణ ప్రయోగాలు.. బాల నటుడిగా మహేష్: నటశేఖర కృష్ణ కూడా తన కెరీర్‌లో ఎన్నో ప్రయోగాలు చేశారు. ఆయన ద్విపాత్రాభినయం చేసిన కౌబాయ్ తరహా చిత్రం మహా మోసగాడు ప్రేక్షకులను ఎంతగానో అలరించింది. విశేషం ఏంటంటే, ఆయన కుమారుడు సూపర్ స్టార్ మహేష్ బాబు బాల నటుడిగా ఉన్నప్పుడే తండ్రి కృష్ణ దర్శకత్వంలో కొడుకు దిద్దిన కాపురం, అన్నాతమ్ముడు సినిమాల్లో డ్యూయల్ రోల్స్ పోషించి చిన్నప్పుడే సూపర్ హిట్లు అందుకోవడం విశేషం. బాక్సాఫీస్ దద్దలాడించిన బాలయ్య, ఎన్టీఆర్: ఇక ఇప్పటి తరం స్టార్లలో నందమూరి బాలకృష్ణ 'అఖండ' సినిమాలో ఒకవైపు రైతుగా, మరోవైపు అఘోరా (అఖండ)గా రెండు విభిన్న పాత్రల్లో ఊరమాస్ నటనతో ఇండస్ట్రీ హిట్ కొట్టారు. మరోవైపు జూనియర్ ఎన్టీఆర్ సైతం 'దేవర' చిత్రంలో తండ్రి (దేవర), కొడుకు (వర)గా నటించి వందల కోట్ల వసూళ్లు సాధించారు. స్టార్ హీరోలు ఇలాంటి ద్విపాత్రాభినయాలతో ఇంకెన్ని వండర్స్ క్రియేట్ చేస్తారో చూడాలి.

# పెద్ది ఈవెంట్ క్లిక్ అయినట్టేనా? రెహమాన్ పై నమ్మకం పెరిగిందా?



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం పెద్దిపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం పెద్దిపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. దర్శకుడు బుచ్చిబాబు సనా తెరకెక్కిస్తున్న ఆ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాలో జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తున్నారు. తాజాగా ఆ సినిమాకు సంబంధించిన ప్రమోషన్స్ కొత్త ఊపు అందుకున్నాయి. ముఖ్యంగా భోపాల్ లో నిర్వహించిన పెద్ది కీ ఆవాజ్ మ్యూజికల్ ఈవెంట్ ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ఆ ఈవెంట్ తర్వాత సినిమాపై మరిన్ని అంచనాలు పెరిగాయని టాక్ వినిపిస్తోంది సాధ్యమేనా? భారీ స్థాయిలో నిర్వహించిన ఆ కార్యక్రమానికి అభిమానుల నుంచి అద్భుతమైన స్పందన వచ్చింది. వేలాది మంది అభిమానులు హాజరై వేడుకను విజయవంతం చేశారు. ఆ ఈవెంట్ లో చిత్ర బృందం పాల్గొని సందడి చేసింది. రామ్ చరణ్ తో పాటు జాన్వీ కపూర్, సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్, నటుడు దివ్యేందు శర్మ పాల్గొనడంతో కార్యక్రమానికి మరింత క్రేజ్ వచ్చింది. ముఖ్యంగా రెహమాన్ స్టేజ్ పై కనిపించగానే అభిమానులు ఫుల్ గా ఎంజాయ్ చేయడం ఆకట్టుకుంది. ఆ వేడుకలో విడుదల చేసిన పాటల్లో మాస్ సాంగ్ కు ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ లభిస్తోంది. రెహమాన్ సంగీతం, భారీ బీట్లు, మాస్ టచ్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. మొదట్లో ఆ సినిమాకు రెహమాన్ సంగీతం ఎలా ఉంటుందో అనే చర్చ నడిచింది. ఎందుకంటే పూర్తి స్థాయి మాస్ స్పోర్ట్స్ డ్రామాకు ఆయన స్టైల్ సెట్ అవుతుందా అనే సందేహాలు వ్యక్తమయ్యాయి. కానీ ఒక్కో సాంగ్ విడుదల అవుతున్న కొద్దీ ఆ అనుమానాలు తగ్గిపోయాయి. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ కు మంచి స్పందన రావడంతో సినిమాపై ఆసక్తి పెరిగింది. అయితే ఇటీవల విడుదలైన ట్రైలర్ చూసిన తర్వాత కొంత మంది ప్రేక్షకులు బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ప్రెజెంటేషన్ విషయంలో ఆలోచనలో పడ్డారనే టాక్ వినిపించింది. అలాంటి సమయంలో మ్యూజికల్ ఈవెంట్ సినిమాకు మళ్లీ పాజిటివ్ బజ్ తీసుకొచ్చిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ముఖ్యంగా ఆ ఈవెంట్ లో రెహమాన్ పెర్ఫార్మెన్స్ హైలైట్ గా నిలిచిందని అభిమానులు సోషల్ మీడియాలో కామెంట్లు చేస్తున్నారు. అంతే కాదు రెహమాన్ ఆ సినిమాకు స్ట్రాంగ్ మ్యూజికల్ అవుట్ పుట్ ఇచ్చారని ఇప్పుడు ఫ్యాన్స్ నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. మాస్ బీట్లతో పాటు ఎమోషనల్ టచ్ కూడా మ్యూజిక్ లో కనిపిస్తోందని చెబుతున్నారు. ముఖ్యంగా స్టేడియం బ్యాక్ డ్రాప్ లో వచ్చే సన్నివేశాలకు ఆయన ఇచ్చిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సినిమాకు మరో స్థాయి తీసుకెళ్తుందని అంచనా వేస్తున్నారు. మరోవైపు చరణ్ లుక్, బాడీ లాంగ్వేజ్ కూడా అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. గ్రామీణ నేపథ్యం, స్పోర్ట్స్ ఎమోషన్స్, మాస్ యాక్షన్ అంశాలతో తెరకెక్కుతున్న ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ ఓపెనింగ్స్ సాధించే అవకాశాలు ఉన్నాయని ట్రేడ్ పండితులు భావిస్తున్నారు.

# ట్రెండీ టాక్: రామ్ చరణ్‌పై 'దురంధర్' ఒత్తిడి



టాలీవుడ్ పాన్ ఇండియా స్టార్లకు అకస్మాత్తుగా సరికొత్త చిక్కులు,

సవాళ్లు ఎదురవుతున్నాయి. టాలీవుడ్ పాన్ ఇండియా స్టార్లకు అకస్మాత్తుగా సరికొత్త చిక్కులు, సవాళ్లు ఎదురవుతున్నాయి. బాక్సాఫీస్ వద్ద దురంధర్, దురంధర్ 2 చిత్రాలు సృష్టించిన అసాధారణ ప్రభంజనం.. సాధించిన రికార్డు బ్రేకింగ్ వసూళ్లు భారతీయ చలనచిత్ర పరిశ్రమలో సరికొత్త బెంచ్ మార్క్ సెట్ చేశాయి. కేవలం కలెక్షన్ల పరంగానే కాకుండా.. ఆ సినిమాల స్క్రీన్ ప్లే ఫార్మాట్, మేకింగ్ స్టాండర్డ్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. దీంతో ప్రస్తుతం టాలీవుడ్ రేస్‌లో ఉన్న టాప్ స్టార్స్ అందరూ తమ తదుపరి చిత్రాలతో అవే ప్రమాణాలను అందుకోవాలని.. రికార్డులను అధిగమించాలని తపిస్తుండటంతో అది కాస్తా తీవ్ర ఒత్తిడిని పెంచడం ఖాయమని అంచనా వేస్తున్నారు. ఈ గట్టి పోటీలో అందరికంటే ముందుగా మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్ ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఆయన నటిస్తున్న తాజా చిత్రం -పెద్ది-పై అటు పరిశ్రమలోనూ, ఇటు ప్రేక్షకుల్లోనూ భారీ అంచనాలున్నాయి. ముఖ్యంగా ఈ సినిమాతో ఉత్తరాదిన బాక్సాఫీస్ వద్ద సరికొత్త వేవ్స్ క్రియేట్ చేయాలని చరణ్ గట్టిగా ప్లాన్ చేస్తున్నారు. దర్శకులు బుచ్చిబాబు సానా, సుకుమార్ అందించిన అద్భుతమైన కంటెంట్‌ను ఆయన బలంగా నమ్మారు. ఈ నమ్మకంతోనే నార్త్ ఇండియా మార్కెట్‌ను కొల్లగొట్టేందుకు చరణ్ రంగంలోకి దిగారు. హిందీ బెల్ట్‌లో ప్రేక్షకులకు పూనకాలు తెప్పించేలా -పెద్ది- చిత్ర బృందం ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తోంది. దేశవ్యాప్తంగా ట్రెండ్ సెట్ చేయడం కోసం గతానికి భిన్నంగా విభిన్నమైన ఉత్తరాది నగరాలను ఎంచుకుని ప్రమోషన్స్ చేస్తుండటం విశేషం.

# ఇప్పుడు టెంపర్ వస్తే రూ.1000 కోట్లు సాధిస్తుందా? సాధ్యమేనా?



యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ కెరీర్ ను మలుపు తిప్పిన సినిమాల్లో టెంపర్ కచ్చితంగా ముందు వరుసలో ఉంటుంది. యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ కెరీర్ ను మలుపు తిప్పిన సినిమాల్లో టెంపర్ కచ్చితంగా ముందు వరుసలో ఉంటుంది. 2015లో విడుదలైన ఆ సినిమా తారక్ లోని నటుడిని మరో స్థాయికి తీసుకెళ్లిందనే అభిప్రాయం అభిమానుల్లో ఇప్పటికీ ఉంది. తాజాగా నిర్మాత నిర్మాత బండ్ల గణేష్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారాయి. ఇప్పుడు టెంపర్ తీస్తే రూ.1000 కోట్లు వచ్చేవంటూ ఆయన చేసిన కామెంట్స్ పై నెట్టింట చర్చ మొదలైంది. నటుడు రాజా రవీంద్రతో బండ్ల గణేష్ పలు ఆసక్తికర విషయాలు వెల్లడించారు. బాద్ షా తర్వాత తారక్ కు వరుసగా ఫ్లాపులు వచ్చాయని, రామయ్య వస్తావయ్యా, రభస ఆశించిన స్థాయిలో ఆడలేదని గుర్తు చేశారు.

అలాంటి సమయంలో వక్కంతం వంశీ చెప్పిన కథ తనకు బాగా నచ్చిందని,

ఆ స్టోరీ దర్శకుడు పూరీ జగన్నాథ్ దగ్గరకు తీసుకెళ్లినట్లు చెప్పారు. కథ విన్న వెంటనే

'ఇది నీకు మరో 'గబ్బర్ సింగ్' అవుతుంది' అని పూరీ చెప్పారని బండ్ల గణేశ్ వెల్లడించారు. అయితే అసలు ప్రశ్న మాత్రం ఒక్కటే.. నిజంగానే ఇప్పుడు టెంపర్ విడుదలైతే రూ.1000 కోట్లు సాధించేదా? సినీ ఎక్స్పర్ట్స్ అభిప్రాయం ప్రకారం దీనికి కచ్చితమైన సమాధానం చెప్పడం కష్టం. ఎందుకంటే 2015లోని మార్కెట్ పరిస్థితులకు ఇప్పటి పరిస్థితులు పూర్తిగా భిన్నంగా ఉన్నాయి. అప్పట్లో పాన్ ఇండియా మార్కెట్ ఈ స్థాయిలో లేదు. ఓటీటీ ప్రభావం కూడా తక్కువే. టికెట్ ధరలు, థియేటర్ కలెక్షన్లు, ఓవర్సీస్ మార్కెట్, డిజిటల్ రైట్స్.. అన్నీ ఇప్పుడు భారీగా పెరిగాయి. అదే సమయంలో ప్రస్తుతం తారక్ మార్కెట్ విపరీతంగా పెరిగింది. ఆర్ఆర్ఆర్ తర్వాత ఆయనకు పాన్ ఇండియా రేంజ్ గుర్తింపు వచ్చింది. హిందీ మార్కెట్ లో కూడా మంచి ఫాలోయింగ్ ఏర్పడింది. అందుకే అభిమానులు ఇప్పటి తారక్ తో అదే స్థాయి కంటెంట్ వస్తే భారీ వసూళ్లు సాధించే అవకాశం ఉండేదేమోనని అభిప్రాయపడుతున్నారు.

అయితే రూ.1000 కోట్లు అంటే మాత్రం చాలా పెద్ద టార్గెట్ అని మరికొందరు అంటున్నారు.

టెంపర్ కథ కూడా ప్రేక్షకులకు మంచిగా కనెక్ట్ అయింది. అవినీతిపరుడైన పోలీస్ అధికారి దయా జీవితంలో జరిగిన సంఘటనలు అతడిని ఎలా మార్చాయనే అంశాన్ని దర్శకుడు చూపించారు.

ముఖ్యంగా క్లైమాక్స్ కోర్టు సీన్ లో తారక్ యాక్టింగ్ కు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఆ సన్నివేశం ఇప్పటికీ తెలుగు సినీ అభిమానులు గుర్తు చేసుకునే క్లాసిక్ మోమెంట్ గా నిలిచింది. సినిమాలో కాజల్ అగర్వాల్ హీరోయిన్ గా నటించగా, ప్రకాష్ రాజ్ విలన్ పాత్రలో ఆకట్టుకున్నారు.

పూరీ జగన్నాథ్ మార్క్ డైలాగ్స్, యాక్షన్ ఎలివేషన్స్, తారక్ ఎనర్జీ కలిసి సినిమాను బ్లాక్ బస్టర్ గా నిలిపాయి.

అప్పట్లో ఆ చిత్రం తారక్ కెరీర్ కు పెద్ద బూస్ట్ ఇచ్చింది. ఆ తర్వాత ఆయన వరుస విజయాలతో స్టార్ హీరోగా మరింత ఎదిగిపోయారు.

ఏదేమైనా బండ్ల గణేష్ చేసిన రూ.1000 కోట్ల కామెంట్ కాస్త అతిశయోక్తిగా అనిపించినా.. టెంపర్ తారక్ కెరీర్ లో స్పెషల్ మూవీ అని చెప్పడంలో డౌట్ అక్కర్లేదు.



Published & Owned by CHERUKU UPENDAR on behalf of HAMSA PUBLICATIONS,Pulblished at H.No:7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR,ABDULLAPURMET MANDAL,Hayanthnagar,Rangareddy District/Hyderabad City,Telangana-Pin:501505. Printed by RATNA GRAPHICS at H.No.2-3-703/7,Tirumala Nagar Colony,Police Lane,Amberpet, Hyderabad-500 013 Telangana.Editor: CHERUKU UPENDAR E-mail:prabhathasuryudueditor@gmail.com PRGI Reg No:TGTEL/25/A0555